నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 28 ఫిబ్రవరి 2026 పేజీలు 8


### జీఐ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని

# ప్రారంభించిన గవర్నర్

**జీఐ హస్త కళలతో అలంకరించిన ప్రత్యేక బస్సును జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దేశంలోనే మొట్ట మొదటిసారిగా జీఐ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గురువారం మహాత్మాగాంధీ బస స్టేషన్‌లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి.సి.,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,టిజిఎస్ఆర్టీసి ఎం.డి. నాగిరెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో తగిన అవగాహన ను పెంపొందిచడం,వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమన్నారు. సంస్కృతి సమాజానికి ఆత్మ స్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యంకాదన్నారు. మిగతా 2లో

## భారీ వాహన చోదకులకు ఉచిత కంటి పరీక్షలు

**సైబరాబాద్ పోలీసుల ఫేజ్ - 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సు**

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసుల, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) ఆధ్వర్యంలో గచ్చిబౌలి వట్టినాగులపల్లిలోని ఎంఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈరోజు 'అరైవ్ అలైవ్ క్యాంపెయిన్2026' ఫేజ్2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ తమ ప్రిస్టిన్ విజన్ ఫౌండేషన్ ద్వారా లారీలు, టిప్పర్, డీసీఎం, బస్సులు తదితర హెవీ వెహికిల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 220 మంది భారీ వాహన చోదకులకు అనుభవజ్ఞులైన ఆప్టోమెట్రిస్టులు పరీక్షలు నిర్వహించారు. సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ.. యుద్ధాలలో మరణించిన వారి కంటే ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఆందోళనకరమన్నారు. ముఖ్యంగా కంటి చూపు లోపం ఉన్నప్పుడు ప్రమాదాలు సంభవించే అవకాశం అధికమని, లాంగ్ డిస్టెన్స్, షార్ట్ డిస్టెన్స్, సైడ్ విజన్ బ్లర్ వంటి సమస్యలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు మిగతా 2లో






# ఇక రవీంద్రభారతి ఆన్ లైన్ బుకింగ్ సేవలు

**వెబ్‌సైట్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి**

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27: చారిత్రక రవీంద్రభారతి వేదికగా కళా ప్రదర్శనలు, సాంస్కృతిక , ఇతర కార్యక్రమాలు నిర్వహించుకునే వారికి ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇకపై హాల్ బుకింగ్ కోసం కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఇంటి నుండే ఆన్‌లైన్ ద్వారా స్లాట్లను బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. శుక్రవారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రవీంద్రభారతి నూతన వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సాంకేతికతను అందిపుచ్చుకో వడం ద్వారా బుకింగ్ ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్వాహకులు వెబ్‌సైట్‌లో తమకు కావలసిన తేదీన స్లాట్ ఖాళీగా ఉందో లేదో స్వయంగా పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఒకవేళ స్లాట్ అందుబాటులో ఉంటే వెంటనే పేమెంట్ రిక్వెస్ట్ వస్తుందని, నగదు చెల్లించగానే ఆ తేదీన వారి పేరిట రిజర్వ్ అవుతుందని వివరించారు. ఒకవేళ కోరుకున్న స్లాట్ ఖాళీ లేకపోతే, సదరు అభ్యర్థనను వెయిటింగ్‌లో ఉంచుతారని, ఆ తర్వాత ఎప్పుడైనా ఖాళీ ఏర్పడితే ప్రాధాన్యత క్రమంలో మేనేజ్‌మెంట్ పేమెంట్ రిక్వెస్ట్ పంపిస్తుందని పేర్కొన్నారు. రవీంద్రభారతిలోని 1036 సామర్థ్యం కలిగిన మెయిన్ హాల్, 120 సీట్ల మినీ హాల్ తో పాటు 100 మంది కూర్చునే సౌకర్యమున్న పైడి జయరాజ్ థియేటర్లను ఈ వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. అయితే పైడి జయరాజ్ థియేటర్ కేవలం లఘు చిత్రాల ప్రదర్శనకు మాత్రమే కేటాయించినట్లు అధికా రులు స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఉదయం, మిగతా 2లో



# బలహీన వర్గాలకు చేయూతనందించడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం

## డా. మహేంద్ర కుమార్ రెడ్డి ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ 320 డిస్ట్రిక్ట్ గవర్నర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బలహీన వర్గాలకు చేయూతనందించడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ 320 డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. Lions Clubs International జిల్లా 320 పరిధిలోని నవభారత్ లయన్స్ క్లబ్ మరియు వనితా భారత్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎన్జిఓ డే సందర్భంగా ఫిబ్రవరి 27వ తేదీ సాయంత్రం 4 గంటలకు బాగ్ లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్ సమీపంలోని శ్యామ్ ప్రసాద్ బస్తీలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ 320 గవర్నర్ డా. మహేంద్ర కుమార్ రెడ్డి హాజరై సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా క్యాబినెట్ సెక్రటరీ తాళ్ళ అంజయ్య , సి.హెచ్. గోపాల్ కృష్ణ , బి. వినయ్ , వనితా భారత్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ జి. కృష్ణవేణి , లయన్ డా. హిప్నో పద్మా కమలాకర్ (మెంటల్ హెల్త్ అవేర్‌నెస్ కోఆర్డినేటర్, జిల్లా 320) పాల్గొని బస్తీ ప్రాంతంలోని మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఆయన



మాట్లాడుతూ ప్రపంచ ఎన్జిఓ డే సందర్భంగా సమాజ సేవా సంస్థల పాత్ర ఎంతో గొప్పదని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని తెలిపారు. హిప్నో పద్మా కమలాకర్ ఆధ్వర్యంలో విద్య, ఆరోగ్యం, మానసిక ఆరోగ్య అవగాహన వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు చేస్తున్నారు ఆమెకు మా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# జీఐ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన గవర్నర్




**మొదటి పేజి తరువాయి :** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తూ ఈ కార్యక్రమం గవర్నర్‌గారి దూరదృష్టి ఫలితమని, జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్, విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, ఈ చర్యలద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థికస్థితి మెరుగపడుతుందన్నారు. టిజిఎస్‌ఆర్టీసిద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృస్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్‌ఆర్టీసి వైస్ చైర్మన్ అండ్ ఎం.డి. నాగిరెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికూడ పాల్గొని ప్రసంగించారు. ఈ బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ విద్యార్థులకు ప్రత్యేకంగా నగదు బహుమతితోపాటు మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్లు, రాజశేఖర్, ఖుస్రో షా ఖాన్, రీజినల్ మేనేజర్లు శ్రీలత, సుధ పరిమళ, జెఎన్ఏఎఫ్.ఏయు ప్రతినిధులు, కళాకారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భారీ వాహన చోదకులకు ఉచిత కంటి పరీక్షలు

**మొదటి పేజి తరువాయి :** చేయించుకోవాలని సూచించారు. మనకు మన కుటుంబ సభ్యులు ఎంత ముఖ్యమో, రోడ్డుపై ప్రయాణించే ఇతర వాహనదారులు కూడా అంతే ముఖ్యమని భావించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా 'డిఫెన్సివ్ డ్రైవింగ్ టెక్నిక్స్' పాటించాలన్నారు. అనంతరం ట్రాఫిక్ డీసీపీ– రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. వాహనదారుడితో పాటు వెనుక కూర్చునే పిల్లియన్ రైడర్లు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు సంవత్సరాలు పైబడిన పిల్లలకు సైతం ఇది వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చాలామంది హడావిడిలో హెల్మెట్ మర్చిపోయామని లేదా జుట్టు రాలుతుందని ఇతర సాకులు చెబుతూ హెల్మెట్ ధరించకపోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ట్రాఫిక్ డీసీపీ – శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ డాక్టర్ శ్రావ్య మాట్లాడుతూ.. దూరం, దగ్గర, పక్క వైపు చూసే చూపు స్పష్టంగా ఉన్నప్పుడే ప్రయాణం సురక్షితమన్నారు. ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన వారు చిన్నపాటి కంటి సమస్యలను నిర్లక్ష్యం




చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ డీసీపీ – రంజన్ రతన్ కుమార్, ట్రాఫిక్ డీసీపీ – శేషాద్రిని రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఆదిమూర్తి, ఎస్సీ ఎస్సీ సీఈఓ నావెద్ ఖాన్, ప్రిస్టన్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సురేష్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్, ఆర్‌సీ పురం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ విద్యాసాగర్ రెడ్డి, కొల్లూరు ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అప్పలనాయుడు, నార్సింగి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు ఆంజనేయులు, గచ్చిబౌలి ట్రాఫిక్ ఆర్ ఐ లవ కుమార్ రెడ్డి, భారీ వాహన డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి మఠాధిపతి పట్టాభిషేకం మహోత్సవంలో పాల్గొన్న విశ్వకర్మ ప్రతినిధులు

## మఠాధిపతి శ్రీ వీరభద్రజ వెంకటాద్రి స్వాముల వారికి శుభాకాంక్షలు తెలిపిన కౌలె జగన్నాదం



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః కంది మల్లయ్య పల్లి బ్రహ్మంగారి మఠంలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ముని మనుమడు వీరబద్రజ వెంకటాద్రి స్వాముల వారి 8వ తరం 12వ మఠాధిపతుల వారి పట్టాభిషేక మహోత్సవం ఘనంగా జరిగింది. మఠాధిపతుల ఆహ్వాన మేరకు పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమానికి అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం సారధ్యంలో విశ్వకర్మ నాయకులు, ప్రతినిధులు హాజరై పట్టాభిషేక మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా కౌలె జగన్నాదం, విశ్వకర్మ నాయకులు మఠాధిపతుల వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, కార్యదర్శి సంకోజు లింగాచారి, వర్కింగ్ ప్రసిడెంట్ గుండోజు గంగాధర్, గౌరవ అధ్యక్షురాలు పట్నాల సావిత్రి, సలహాదారులు కనపర్తి లక్ష్మణ్, మహిళా ఉపాధ్యక్షురాలు ఉప్రోజు వరలక్ష్మి, నరహరి, లక్ష్మణ్, వేణు, అక్కెనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక రవీంద్రభారతి ఆన్ లైన్ బుకింగ్ సేవలు

**మొదటి పేజి తరువాయి :** మధ్యాహ్నం, సాయంత్రం అని మూడు స్లాట్లు అందుబాటులో ఉంటాయని, ప్రదర్శనకారులు 90 రోజుల ముందే తమ స్లాట్‌ను బుక్ చేసుకునే వీలుందని తెలిపారు. కేవలం నిర్వాహకులకే కాకుండా, కళాభిమానుల సౌకర్యార్థం ప్రతిరోజూ రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమాల వివరాలను కూడా వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వివరించారు. కార్యక్రమంలో భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, ఏవో గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్ర టాయ్‌లెట్స్!



ఆర్టీసీ బస్ ప్రయాణం మహిళలకు ఉచితం ఇచ్చారని, ఇది బావుందని హర్షించారు తెలుగురాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోపరాజు రవి పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాపుల్లో మహిళలకు ఉచిత టాయిలెట్ సౌకర్యం కల్పించడంలో ఎందుకు వెనక్కుపోతన్నారని ఆయన ప్రశ్నించారు. ఫ్రీటాయిలెట్స్ పర్యవేక్షణ కూడా అధ్వాన్నంగా ఉన్నాయని ఆరోపించారు. స్వచ్ఛభారత్ సరిగా అమలు కావడం లేదన్నారు. టాయ్‌లెట్స్ పగలి ఉన్నాయని దుర్గంధంగా ఉన్నాయని తెలిపారు. **–ముషీరాబాద్, మేజర్‌న్యూస్**

# ఘనంగా మాజీ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ మాజీ కార్పొరే టర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిం చబడ్డాయి. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్ర తినిధులు, రాజకీయ నాయకులు, అభిమానులు ఆమెను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రణయ ధనరాజ్ యాదవ్ గారు కార్పొరేటర్‌గా పనిచేసిన కాలంలో డివిజన్ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె చూపిన చొరవ, సేవాభావం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ సర్పంచ్ ప్రమీల సాయిలు యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవి కిరణ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు బొబ్బ శ్రీనివాస్, సంబశివా రెడ్డి, మంజునాథ్, రాము యాదవ్, ప్రదీప్ తాళ్లూరి, కాశీ రామ్, జలగం చంద్రయ్య, కురుమూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రెడ్డీస్ ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అభిమానులు పాల్గొని ఆమెకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందాలని ఆకాంక్షించారు.

# శామ్‌సంగ్ గెలాక్సీ ఏఐ ఎస్ 26 సిరీస్- ఆవిష్కరించిన నటి నిధి అగర్వాల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బజాజ్ ఎలక్ట్రానిక్స్ సరికొత్త శామ్సంగ్ గెలాక్సీ ఏఐ ఎస్ 26 సిరీస్‌ను గ్రాండ్‌గా ఆవిష్కరించింది. శుక్రవారం హైదరాబాద్ కూకట్‌పల్లిలోని నెక్సస్ హైదరాబాద్ మాల్ అలాగే కెపిహెచ్‌బిలో జరిగిన శామ్‌సంగ్ గెలాక్సీ ఏఐ ఎస్ 26 సిరీస్ ప్రారంభోత్సవంలో నటి నిధి అగర్వాల్, ప్రేమ్‌చంద్ దేవర్‌కొండ సిఎఫ్ఓ–బజాజ్ ఎలక్ట్రానిక్స్, బాలాజీ ఆర్ (సేల్స్ హెడ్ – సౌత్ ఇండియా–శామ్‌సంగ్), జయదీప్ (మార్కెటింగ్ హెడ్ – సౌత్ ఇండియా–శామ్‌సంగ్), రఘువీర్ సింగ్ రైజాదా (టిఎస్ ? ఎపి – సేల్స్ హెడ్ – శామ్‌సంగ్), సతీష్ బాబు (టిఎస్ ? ఎపి – సెల్ అవుట్ హెడ్ – శామ్‌సంగ్)తో కలిసి పాల్గొన్నారు. గెలాక్సీ ఎస్ 26 అల్ట్రా, గెలాక్సీ ఎస్ 26+ మరియు గెలాక్సీ ఎస్ 26 లతో కూడిన గెలాక్సీ ఎస్ 26 సిరీస్ ఇప్పుడు బజాజ్ ఎలక్ట్రానిక్స్ స్టోర్‌లలో ప్రీ–ఆర్డర్ కోసం అందుబాటులో ఉంది. కస్టమర్లు బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో గెలాక్సీ ఎస్ 26 సిరీస్‌ను ముందస్తు ఆర్డర్ చేయవచ్చు మరియు రూ. 20 వేల వరకు ప్రయోజనాలను పొందవచ్చు అని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా ఖాటూ శ్యామ్ బాబా జయంతి వేడుకలు

## పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మిరియాల ప్రీతమ్

మియాపూర్,మేజర్ న్యూస్ : ఖాటూ శ్యామ్ బాబా జయంతి సందర్భంగా చందానగర్‌లోని గాంధీ స్టాట్యూ రోడ్ వద్ద నిర్వహించిన భక్తి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ, ఖాటు శ్యాం బాబా ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో శాంతి, సౌఖ్యం, విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. కష్టకాలంలో భక్తులకు అండగా నిలిచిన దేవుడిగా శ్యామ్ బాబా విశ్వాసాన్ని మరింత బలపరుస్తారని తెలిపారు. అలాగే, భక్తులతో కలిసి జయంతి వేడుకల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల భావన, ఐక్యత ఆధ్యాత్మికత పెంపొందేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. పూజ కార్యక్రమం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అజిత్, పరదేశి నాయుడు,



భాటియా, వెంకటేష్, మధు తదితరులు, స్థానిక నాయకులు, భక్తులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగాది స్వర్ణ నంది పురస్కారాలకు ఆహ్వానం

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : ఉగాది పండుగ సందర్భంగా స్వర మాధురి సంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఉగాది స్వర్ణ నంది పురస్కారాలు ప్రధానోత్సవ కార్యక్రమం మార్చి 21వ తేదీ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్ లో నిర్వహిస్తునట్లు సంస్థ అధ్యక్షురాలు సాయి పావని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రంగాలలో సేవలందించిన వారిని గుర్తించి ఉగాది స్వర్ణ నంది పురస్కారాల అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో భాగంగా సంగీత, నృత్య ప్రదర్శనలు ఉంటాయని, ఆసక్తి గల గాయకులు, నృత్య కళాకారులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7981536309 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# నేడు ఎల్బీ స్టేడియంలో రైతుకు వందనం

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సౌజన్యంతో శ్రీ సాయి అలేఖ్య ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన ఎల్బీ స్టేడియంలో రైతుకు వందనం రైతే రాజు పేరిట భారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షురాలు అరుణ ఉపద్రష్ణ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎల్బి స్టేడియంలో ఆమె ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ 5000 మంది కళాకారులతో రైతుకు నీరాజనం కల్పిస్తూ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఈ ప్రదర్శన స్థానం సంపాది ంచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి లతోపాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు.

## నకిలీ సంస్థ పేరిట మ్యూల్ ఖాతాలు - బ్యాంక్ మేనేజర్ సహా నలుగురు అరెస్ట్



కొండాపూర్,మేజర్ న్యూస్ : నకిలీ వ్యాపార సంస్థల పేర్లతో మ్యూల్ బ్యాంక్ ఖాతాలు తెరిచి సైబర్ మోసాలకు సహకరిస్తున్న ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు చెందిన బ్రాంచ్ మేనేజర్, సేల్స్ మేనేజర్ కూడా ఉన్నారు. సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. పహాడీ షరీఫ్‌కు చెందిన జవ్వాద్ ఖాద్రీ రిఫాయి, మహమ్మద్ నౌషాద్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతాలను సమకూర్చేందుకు పథకం పన్నారు. ఇందులో భాగంగా ఒక షట్టర్‌ను అద్దెకు తీసుకుని, స్టార్ అగ్రో ఇండస్ట్రీస్ పేరుతో నకిలీ అద్దె ఒప్పందాలు, తప్పుడు వ్యాపార పత్రాలను సృష్టించారు. ఈ నకిలీ పత్రాల ఆధారంగా జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేల్స్ మేనేజర్ పాముల ప్రణవ రాజ్, బ్రాంచ్ మేనేజర్ శంకర్ రాథీ సహకారంతో కరెంట్ ఖాతా ప్రారంభించారని తెలిపారు. ఖాతా తెరిచిన వెంటనే దానికి సంబంధించిన ఏటీఎం కార్డు, చెక్ బుక్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలతో పాటు సిమ్ కార్డును కూడా సైబర్ మోసగాళ్లకు అప్పగించారన్నారు. దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 2025లో ఈ ఖాతా ద్వారా సుమారు రూ. 6.67 లక్షల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. నిందితులు పరారీలో ఉండగా, ఫిబ్రవరి 26, 2026న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. సైబర్ క్రైమ్స్ పోలీసు విచారణలో.. సదరు బ్యాంకు శాఖలోనే దాదాపు 30కి పైగా మ్యూల్ ఖాతాలు తెరిచినట్లు నిందితులు అంగీకరించారన్నారు. ఈ ముఠా వెనుక ఉన్న ఇతర సభ్యులను, బాధితుల వివరాల కోసం దర్యాప్తు చేస్తామన్నారు. డబ్బు కోసం బ్యాంక్ ఖాతాలు, కేవైసీ పత్రాలను ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. బ్యాంకు సిబ్బంది నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు లేదా .. పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

## డబల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణ నాణ్యతపై బీజేపీ నాయకుల పరిశీలన



కొంపల్లి మేజర్ న్యూస్ : డబుల్ బెడ్రూంలో పునర్నినిర్మాణంలో భాగంగా నిర్మాణంలో ఇసుక చూడడానికి కొంచెం కుప్పలు పోసి వాడకంలో మాత్రం మొత్తం డస్ట్ వాడుతున్నారని సమాచారంతో శుక్రవారం దుండిగల్ సర్కిల్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి సర్కిల్ మూడు డివిజన్ల బిజెపి నాయకులు కలిసి బౌరంపేట, గాగిలాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలు ఇసుక వాడకపోవడమే కాకుండా గాగిల్లాపూర్ 214 లో అది డస్ట్ లేకపోతే బూడిద అనేది అర్థం కానీ పరిస్థితి నెలకొందని తెలిపారు. మేస్త్రి కూలీలను అడిగితే ఇది ప్లాస్టింగ్ వాడుతున్నామని వారు చెప్పడం దీంట్లో ఇసుక ఏమాత్రం కూడా లేకపోవడం శోచనీయమని అన్నారు. నాణ్యతలేని ఇలాంటి నిర్మాణాల వల్ల భవిష్యత్తు ప్రజలకు కేటాయించిన తర్వాత కూలిపోతే జరిగే ప్రాణనాష్టం ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. ఇలాంటి నాసిరకం నిర్మాణాల వల్ల కాంట్రాక్టర్లు అధికార పార్టీ నాయకుల జేబులు నిండుతాయి కానీ సామాన్యుల ప్రాణాలు మీదకు వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే దీనిపైన ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షించి, ఈ నిర్మాణాలు యొక్క కాంట్రాక్టర్లు రద్దు చేయాలని కోరారు.

**LOSS OF DOCUMENTS**

I submit that Agreement of Sale cum General Power of Attorney with possession Registered No.17764/2006, Dated: 18.10.2006, executed by Sri. Nellanti Mallaiah in favour of Sri. M. Venkatesh, has been Lost/Misplaced by me ORIGINAL REGISTRATION SALE DEE Agreement of Sale CUM GENERAL POWER OF ATTORNEY WITH POSSESSION, has been lost by me on 17.03.2025, while traveling to L.B. Nagar to Hayathnagar after completion of office work. If found please contact No. +919849474731

**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.**

O.S. No. 416 of 2026

Between:-

1. Mrs.Kunapuli Rajyalaxmi, W/o Late K.P Sarma @ Kunapulli Parbhakara Sarma, Aged about 81 years,Occ Household
2. Mr K.V. Subrahmanyam, S/o Late K.P Sarma @ Kunapulli Parbhakara Sarma, Aged about 56 years,Occ Service
3. Mr K.V Ramana Moorthy, S/o Late K.P Sarma @ Kunapulli Parbhakara Sarma, Aged about 48 years,Occ Service, R/o H.No 13-3-595/A/7/2, Durga Nagar, Jiyaguida,Hyderabad.

.... Plaintiffs

And

1. The Tahsildar, Asif Nagar Mandal,Hyderabad.
2. All Concerned ....Defendants

To,
All Concern

Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status of Late K.P Sarma @ Kunapulli Parbhakara Sarma and the same is posted to 13-03-2026 at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)
**GAURAV KWATRA**
**THOMAS JOSEPH LLOYD**
Advocates & Associates
COUNSEL FOR PLAINTIFFS
Office at M1 & M2, H.No. 3-6-728, Himayathnagar, Hyderabad
Ph. 9885058221.

**IN THE COURT OF HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**

O.S. No. 289 of 2026

Between :

1. Sri. Ladva Satyanaryana, S/o. Late. Ladva Jangaiah, Aged about 67 Years, Occ: Business,
2. Sri. Ladva Hariprasad s/o. Ladva Satyanaryana, Aged about 38 Years, Occ : Business,
3 Sri. Ladwa Harinath, s/o. Ladva Satyanaryana, Aged about 36 Years, Occ : Business,

All above are R/o. 13-6-434/C/7A, Maruthi Nagar, Ring Road, PVNR P. No. 84, Mehidipatnam, Golconda, Hyderabad, Telangana, 500-008. ....Plaintiffs

AND

1. The Tahsildar, Asif Nagar Mandal, Hyderabad.
2. All Concerned ..Defendants

Please take notice of my clients, Sri. Ladva Satyanarayana and others, have filed the above suit seeking Declaration declaring the Plaintiffs as the lawful Legal Heirs of Late L. Shasikala, and the matter is posted for appearance of Defendants and all concerned on 06-03-2026 before the Hon'ble Junior Civil Judge, City Civil Court, Hyderabad. Therefore, all persons having any claim, right, title, interest, or objection in respect of the legal heirship of Late L. Shasikala are hereby called upon to appear before this Hon'ble Court either in person or through an Advocate on the said date, failing which the matter will be heard and decided ex-parte.

(BY ORDER OF THE COURT)
**NIKUNJ DUGAR**
M/ s. Pivot Legal Office No. 324, 3rd floor, Down Town Mall, Lakdikapul, Hyderabad. Ph No. +91 9789000094

**IN THE COURT OF THE HON'BLE III ADDL. SENIOR CIVIL JUDGE, R.R DISTRICT, AT :: L.B NAGAR**

O.S No. 697 OF 2025

BETWEEN:
N. BALAKRISHNA & Others ... PLAINTIFFS
AND
Mora Narsimha & 6 Others ... DEFENDANTS

TO,
Defendant No.7: Smt. Surasani Praveena, W/O. S. Laxmikanth, Aged about 50 years, Occ: Software Employee, R/o Flat No.406, Creative Sneha Apts, Kondapur, Hyderabad - 500032.

Please take notice that the above named Plaintiffs filed the above O.S. against you and others for Partition & Separate Possession and the same is posted to 11-03-2026 for your appearance and w.s & counter, if any Hence you are hereby required to appear before this Hon'ble court on 11-03-2026 at 10-30 am. either in person or through an advocate duly instructed by you, failing which the matter will be decided on merits by setting you ex-parte.

(BY ORDER OF THE COURT )
Sd/- **P.SAI KRISHNA**
*B.TECH, LL.B(HON'S)*
ADVOCATE
O/o : 8-26/2,RMR COLONY, ALAMSGUDA, R.R DIST.
Cell : 8555862538

NOTICE

**BEFORE THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**

O.S. No. 475 of 2026

Between:-

1. Rakhee Agarwal, W/o. Late Umesh Agarwal, Age: 51 years, Occupation: House Wife,
2. Divesh Agarwal, S/o. Late Umesh Agarwal, Aged: 31 years, Occupation: Business,
3. Manish Agarwal, S/o. Late Umesh Agarwal, Age: 28 years, Occupation: Business,
4. Roshni Agarwal, D/o. Late Umesh Agarwal Age: 22 years, Occupation: Business,

All above are R/o H.No; 14-1-362,New Aghapura,
Near Maharana Pratap Community Hall, Nampally,Hyderabad.500001

... Plaintiffs

And

1. Mandal Revenue Officers, Nampally Mandal, Hyderabad.
2. All Concerned ....Defendants

To,
All Concern

Please take notice that the above said Original Suit No. 475 of 2026 has been filed before the Hon'ble IIIrdJunior Civil Judge, City Civil Court, at Hyderabad seeking a declaration of Plaintiffs as the legal heirs of Late Mr. Umesh Agarwal for legal status and the above captioned matter is posted to 13.03.2026 at 10.30 A.M for appearance and objections.
Incaseof any claims in the above suit, the concerned people may approach the above mentioned Hon'ble Court on the said date with their claim. If no appearance is entered by any person by13.03.2026, the matter will be proceeded ex-parteand will be decided on merits.

(BY ORDER OF THE COURT)
Sd/- **DISHA AGARWAL,S.NIKHITA&SRITAJA MANDALA,** Advocates
Flat No. 101, BASK Residency, Road No. 4, Shantinagar Colony, Masab Tank, Hyderabad.Ph +91 8885206799

NOTICE

**BEFORE THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**

O.S. No. 578 of 2026

Between:-

1. Rajesh Agarwal, S/o. Late Ramesh Lal Agarwal, Age: 56 years , Occ: Business,
2. Gopal Agarwal, S/o. Late RameshLal Agarwal, Age: 53 years, Occ: Business,
3. Mukesh Agarwal, S/o. Late Ramesh Lal Agarwal, Age: 50 years, Occ: Business,
4. Rakhee Agarwal, W/o. Late Umesh Agarwal, Age: 51 years, Occ : House Wife,
5. Divesh Agarwal, S/o. Late Umesh Agarwal, Age: 31 years, Occ: Business,
6. Manish Agarwal, S/o. Late Umesh Agarwal, Age: 28 years, Occ: Business,
7. Roshni Agarwal, D/o. Late Umesh Agarwal, Age: 22 years, Occ: Business,

All R/o H.No; 14-1-362,New Aghapura, Near Maharana Pratap Community Hall, Nampally, Hyderabad. 500001 ... Plaintiffs

And

1. Mandal Revenue Officers, Nampally Mandal, Hyderabad.
2. All Concerned ....Defendants

To,
All Concern

Please take notice that the above said Original Suit No. 578 of 2026 has been filed before the Hon'ble IIIrdJunior Civil Judge, City Civil Court, at Hyderabad seeking a declaration of Plaintiffs and Mr. Late Umesh Agarwal as the legal heirs of the late Satyabhama Bai for legal status and the above captioned matter is posted to 18-03-2026 at 10.30 A.M for appearance and objections.
Incaseof any claims in the above suit, the concerned people may approach the above mentioned Hon'ble Court on the said date with their claim. If no appearance is entered by any person by 18.03.2026 the matter will be proceeded ex-parteand will be decided on merits.

(BY ORDER OF THE COURT)
Sd/- **DISHA AGARWAL,S.NIKHITA&SRITAJA MANDALA,** Advocates
Flat No. 101, BASK Residency, Road No. 4, Shantinagar Colony, Masab Tank, Hyderabad. Ph +91 8885206799

# బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో మంత్రి కొండా సురేఖ ఆకస్మిక తనిఖీలు



అమీర్ పేట,మేజర్ న్యూస్: బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో జరుగుతున్న అవకతవకలపై ఫిర్యాదులు రావడంతో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమతో కలిసి శుక్రవారం వచ్చిన ఆమె నేరుగా అడ్మినిస్ట్రేషన్ రూమ్‌కు వెళ్లి రికార్డులను పరిశీలించారు.ప్రసాద కౌంటర్లు, రికార్డ్ రూమ్, ఈవో కార్యాలయం, నిర్మాణంలో ఉన్న పార్కింగ్ కాంప్లెక్స్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లను పరిశీలించి, అధికారుల పనితీరుపై ఆరా తీశారు. తనిఖీల సందర్భంగా ప్రసాదం నాణ్యత,పరిమాణంలో భారీ లోపాలను మంత్రి గుర్తించారు. 200 గ్రాములు ఉండాల్సిన పులిహోర ప్యాకెట్ కేవలం 150 గ్రాములే ఉండటాన్ని చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రసాదం తయారీ గది అపరిశుభ్రంగా ఉండటంతో తక్షణమే శుభ్రం చేయాలని ఆదేశించారు.లడ్డూ,నెయ్యి, నూనె నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను,ఒక పూజారిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు.నగలు, విరాళాలు, జీతభత్యాల వివరాలపై అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు.ఆలయ రికార్డులన్నింటినీ స్వాధీనం చేసుకుని విచారణ జరపాలని




దేవాదాయ శాఖ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు.అనంతరం మాట్లాడుతూ అవినీతికి పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని, దేవుడి సన్నిధిలో అక్రమాలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.త్వరలోనే ఆలయానికి శాశ్వత ఈవోను నియమిస్తామని ప్రకటించారు.టెండర్ల ప్రక్రియలో మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు.ముఖ్య.మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలోని ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు.బల్కంపేట ఆలయానికి పూర్వవైభవం తీసుకువస్తామని కొండా సురేఖ పేర్కొన్నారు.

# ఐక్యత లేకనే దళితులం నష్టపోతున్నాం




హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : దళితుల మధ్య ఐక్యత లేక ఆర్థిక, రాజకీయ రంగాల్లో నష్టపోతున్నామని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. శుక్రవారం మాదిగ హక్కుల దండోరా ఆవిర్భావ దినోత్సవ వేడుకకు ఆయన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన ఈ వేడుకల్లో వారు మాట్లాడారు. మన జాతికి సర్దుకుపోయే తత్వం ఎక్కువ కావడం వల్ల వెనుకబాటుకు గురవుతున్నామన్నారు. అంబేద్కర్ ఇచ్చిన ఓటును ఉపయోగించి శక్తిని చాటాలని కోరారు. రాజకీయాలు చేయడంలో మనం వెనుకబడి పోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పేరుమాల్ల రామకృష్ణ మాదిగ, బుగ్గ మైసయ్య మాదిగ, బైరి వెంకటేష్, విజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ లోని తిరుమల తిరుపతి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు తులసి దళాలు పుష్పాలు అభిషేకాలతో స్వామివారికి ఆలయ పూజార్లు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో సీనియర్ నాయకులు జర్నలిస్ట్ ముక్క దేవేందర్ అనురాధ గుప్తా పెళ్లిరోజు సందర్భంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీర బొమ్మ విశ్వనాథ్ ప్రీతి, మనవడు వివ్యాన్ గుప్తా, ముక్క సునీల్ కుమార్ కి ఆలయ పూజారి స్వామి వారి హారతులిచ్చి ఆశీర్వాదం అందజేశారు. ముందుగా స్వామివారికి బుట్టలలో వందలాది మంది భక్తులు ఊరేగింపుతో తీసుకువచ్చిన తులసీ దళాలు వివిధ రకాల పుష్పాలను, ఆలయ పూజారులు భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగ పూజ చేశారు. భక్తులకు అన్నప్రసాదాలు తీర్థ ప్రసాదాలను అందించి, స్వామి ఆశీర్వాదాలు అందజేశారు.

# విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యం : ఎమ్మెల్యే వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యమని, క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 129 సూరారం డివిజన్ శ్రీ లక్ష్మీ నగర్ లో కాలనీలో రాహుల్ రెడ్డి, సుభాష్ రెడ్డి, రవీష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లార్విన్ బాడ్మింటన్ అకాడమీని బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శారీకర దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని, ప్రతీ ఒక్కరూ ఏదో ఒక క్రీడ పట్ల ఆసక్తిని కనబరిచినట్లయితే శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు యాదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల శ్రీను, శ్రీనివాస్, అమృతా, బషీరుద్దీన్, అజయ్, సిద్దు, మన్నె గుణేష్, గుమ్మడి ప్రసాద్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళల కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు స్థానికులు తమ సమస్యలపై వినతిపత్రాలతో పాటు శుభకార్యాల ఆహ్వాన పత్రికలతో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కలిశారు. షాపూర్ నగర్‌లోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు పలు ప్రాంతీయ సమస్యలను వివరించగా, శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. మరికొన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. అదేవిధంగా నియోజకవర్గానికి చెందిన పలువురు తమ కుటుంబ శుభకార్యాల ఆహ్వాన పత్రికలను అందజేసి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్, ధర్మకర్తల మండలి ఘనంగా అభినందన సభ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ మరియు ధర్మకర్తల అభినంద సభ శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితుల ఆశీర్వాద ధ్వనుల మధ్య చైర్మన్ కాచం రాము, ధర్మకర్తల మండలి సభ్యులుగా మున్నూరు చందు, కైలాస్ అరుణ్ కుమార్, ప్రతాప్, రమణి, నరేష్, శ్యామల, తదితరులు పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పదవి బాధ్యత మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఫౌండర్ చైర్మన్, నోముల ప్రకాష్, ఏడుకొండలు, జలంధర్ రెడ్డి, మహేందర్, అనిల్, శిల్పాచారి, కరాటే రాజు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, బస్తీ నాయకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన చైర్మన్, ధర్మకర్తలకు అభినందనలు తెలిపారు.

# కాలనీలలో అభివృద్ధి పనులను పరిశీలించిన మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు స్‌కెడినగర్, హరిహరపురం కాలనీ, సామానగర్ కాలనీలలో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్డు పనులను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తాజా మీజీ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు, సీనియర్ నాయకులు కొత్త రవిశంకర్, మహేందర్‌రెడ్డి, ఎస్‌కెడినగర్ కాలనీ అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, సామనగర్ కాలనీ అధ్యక్షులు జానయ్యగౌడ్, ఎస్‌కెడినగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రావు, ట్రెజరర్ కృష్ణారావు, సామనగర్ కార్యదర్శి సతీష్‌చారి, రమేష్‌బాబు, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ శాఖలో బదిలీలు, పోస్టింగులు వెంటనే చేపట్టాలి

- ఎనిమిదేళ్లుగా బదిలీలు జరగక తీవ్ర వేదనకు గురవుతున్న కానిస్టేబుళ్లు
- కొంతమంది అధికారులకు ప్రమోషన్ ఇచ్చినా...పోస్టింగ్ ఇవ్వని దుస్థితి
- ఎక్సైజ్ ఉద్యోగుల ఇబ్బందులు ప్రభుత్వం గుర్తించాలి
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గత ఎనిమిదిన్నర ఏండ్లుగా ఎక్సైజ్ శాఖలో పెండింగ్లో ఉన్న బదిలీలు, పోస్టింగుల ప్రక్రియను వెంటనే చేపట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాదులోని తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడుతూ.... ఎక్సైజ్ శాఖలో మరుగున పడిన బదిలీల అంశాన్ని గతంలో ముఖ్యమంత్రి, మంత్రి, సిఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.

ఎక్సైజ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు బదిలీలకు నోచుకోవడం లేదని, కొంతమంది అధికారులకు ప్రమోషన్ ఇచ్చినప్పటికీ నేటికీ పోస్టింగ్ మాత్రం ఇవ్వలేదన్నారు. బదిలీల అంశాన్ని కొంతమంది అధికారుల తీరు వల్ల ఆపడం జరిగిందని, ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకే చోట ఎనిమిదిన్నర సంవత్సరాలు పనిచేసిన కానిస్టేబుళ్ల ఇబ్బందులు ఉన్నతస్థాయి అధికారులకు గాని, ప్రభుత్వానికి కానీ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ అంశంపైనే అనేకసార్లు బీసీ పొలిటికల్ జేఏసీ ప్రస్తావించడం జరిగిందని, తాజాగా చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రెటరీలను కలిసి వివరించడం జరిగిందన్నారు. ఈవిషయంపై సానుకూలంగా స్పందించిన సిఎస్ గారు మరో వారం రోజుల్లో బదిలీల ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రెండు మూడు పోస్టింగ్ లు ఒకే అధికారి నిర్వర్తిస్తుండడం వల్ల ప్రజలకు, ప్రభుత్వానికి ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. కనుక వెంటనే ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు గోటూరి రవీందర్ గౌడ్, యశ్వంత్, రేనట్ల మల్లేష్ , వినోద్ సాగర్, శ్రీధర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ల సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి వినతి

### త్వరలో పరిష్కారం చూపుతామని హామీ

ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: చైతన్యపురి డివిజన్ పరిధిలోని ద్వారకాపురం సీనియర్ సిటిజన్స్ సేవాసమితి సభ్యులు గురువారం దేవిరెడ్డి సుధీర్ రెడ్డిను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ భవనం రోడ్డు పక్కన ఉండటంతో వాహనాల పొగ కాలుష్యం, శబ్ద కాలుష్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాలనీల్లో నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పథకాలు ప్రతి సీనియర్ సిటిజన్‌కు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రెండు మూడు రోజుల్లో సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని సందర్శించి తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమం, భద్రత, ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని, 60 ఏళ్లు పైబడిన వారికి ఆరోగ్య పరీక్షలు, పెన్షన్లు, ప్రయాణ రాయితీలు ఉన్నాయని



తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బీజేపీ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ద్వారకాపురం సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు కె.ఏ.ప్రసాద్, ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, శ్రావణ్, సుబ్బారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో నిస్సాన్ గ్రావైట్ ఆవిష్కరణ రూ. 5.65 లక్షలకే 7-సీటర్ ఎంపీవీ!




హైదరాబాద్, మేజర్ న్యూస్ : నిస్సాన్ మోటార్స్ ఇండియా భారత మార్కెట్లోకి తన సరికొత్త 7–సీటర్ ఎంపీవీ మోడల్ ఆల్–న్యూ నిస్సాన్ గ్రావైట్‌ను ఘనంగా విడుదల చేసింది. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నటి సునైనా బాదం ఈ వాహనాన్ని ఆవిష్కరించారు. వినియోగదారులకు అందుబాటు ధరలో, అత్యాధునిక ఫీచర్లతో కేవలం రూ. 5.65 లక్షల (ఎక్స్–షోరూమ్) ప్రారంభ ధరతో దీనిని మార్కెట్లోకి తెచ్చారు. ప్రతి కుటుంబానికి సరిపోయేలా గ్రావైట్ వైబ్రంట్ మొబిలిటీ గ్రూప్ ఎండీ మిస్టర్ సిరాజుద్దీన్ బాబు ఖాన్ మాట్లాడుతూ, భారత్‌లో నిస్సాన్ పునరాగమనానికి గ్రావైట్ ఒక నాంది అని పేర్కొన్నారు. చెన్నైలో తయారవుతున్న ఈ మేడ్ ఇన్ ఇండియా వాహనం భారతీయ కుటుంబాల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిందని తెలిపారు. వాహన ప్రత్యేకతలు: ఫ్లెక్సిబుల్ సీటింగ్: అవసరానికి తగినట్లుగా 2 నుండి 7 మంది కూర్చునేలా సీట్లను మార్చుకోవచ్చు. బూట్ స్పేస్: 5 సీటర్ మోడ్‌లో 625 లీటర్లు, 7 సీటర్ మోడ్‌లో 84 లీటర్ల స్థలం ఉంటుంది. భద్రత: 6 ఎయిర్‌బ్యాగ్స్‌తో పాటు 30కి పైగా ప్రామాణిక సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. డిజైన్: ఎత్తైన గ్రౌండ్ క్లియరెన్స్, మస్క్యులర్ బాడీ లైన్స్ మరియు ఆకర్షణీయమైన హెడ్‌ల్యాంప్స్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. కలర్స్: ఫారెస్ట్ గ్రీన్, ఒనిక్స్ బ్లాక్, సిల్వర్, వైట్ మరియు మెటాలిక్ గ్రే వంటి 5 రంగుల్లో లభ్యం. భవిష్యత్ ప్రణాళికలు: నిస్సాన్ మ్యాగ్నైట్ విజయం తర్వాత, గ్రావైట్ విడుదల నిస్సాన్ బ్రాండ్‌పై నమ్మకాన్ని పెంచుతుందని ఏఎస్ఎమ్ సౌత్ సేల్స్ అశోక్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే 2026 మధ్యలో టెక్టన్ ఎస్‌యువిని, 2027 ప్రారంభంలో మరో సి-ఎస్‌యువిని విడుదల చేసేందుకు సంస్థ సిద్ధమవుతోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 280కు పైగా కస్టమర్ టచ్‌పాయింట్లతో నిస్సాన్ తన నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ, 65 దేశాలకు ఎగుమతులు చేస్తోంది.

# న్యాయం గెలిచింది ...

**- ఆప్ పార్టీ రాష్ట్ర సలహాదారు డాక్టర్ దిడ్డి సుధాకర్**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఢిల్లీలో వెలువడిన హై కోర్టు తీర్పు దేశ రాజకీయ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని ,ఆమ్ ఆద్మీ పార్టీ నాయకత్వం అరవింద్ కేజ్రీవాల్ , ఇతర నాయకులపై నమోదైన కేసులను కోర్టు కొట్టివేయడం వల్ల న్యాయం గెలిచిందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సలహాదారు అధికార ప్రతినిది డాక్టర్ దిడ్డి సుధాకర్ ఒక ప్రకటన లో తెలిపారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ కుట్ర పూరితంగా కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపినా, మచ్చలేని ఆయన వ్యక్తిత్వానికి ఢిల్లీ హైకోర్టు తీర్పు నిదర్శనమన్నారు. దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఎదుగుదలను ఓర్వలేక మోదీ – షా సర్కార్ ఆప్ నాయకులను జైళ్లలో ఉంచడం, నిరంతర దాడులు చేయడం, పార్టీని బలహీనపరచే ప్రయత్నాలు చేసినప్పటికీ, పార్టీ నాయకత్వం గానీ, కార్యకర్తలు గానీ ఎప్పుడూ లొంగలేదని. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కూడా పార్టీ ధైర్యంగా నిలబడి ప్రజాస్వామ్య విలువలను కాపాడిందని గుర్తు చేసారు. నిజాయితీకి నిలువుటద్దం అరవింద్ కేజ్రీవాల్ అని ఢిల్లీ హై కోర్ట్ తీర్పు బీజేపీ కు చెంపపెట్టు అని అన్నారు. రాబోయే రోజుల్లో దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల కోసం యువత, విద్యార్థులు ముందుకు వచ్చి ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలుపునిచ్చారు.



# గ్లోబల్ హెచ్‌ఆర్ డైలాగ్‌లో భారత్ కేంద్ర బిందువు

**న్యూఢిల్లీలో అంతర్జాతీయ మానవ వనరుల సదస్సును నిర్వహించిన బ్లూ ఓషన్ కార్పొరేషన్**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ మానవ మూలధన రంగంలో భారత్ ప్రాధాన్యతను మరింత బలోపేతం చేస్తూ, బ్లూ ఓషన్ కార్పొరేషన్ ఫిబ్రవరి 24, 2026న న్యూఢిల్లీలో అంతర్జాతీయ మానవ వనరుల సదస్సు తొలి భారత సంచికను నిర్వహించింది. ప్రతిష్టాత్మక తో భాగస్వామ్యంతో జరిగిన ఈ సదస్సులో 500 మందికి పైగా సీనియర్ నాయకులు, కార్పొరేట్ నిర్ణయాధికారులు, విధాన రూపకర్తలు పాల్గొన్నారు. ముఖ్యోపన్యాసం చేసిన అమీ డుఫ్రేన్, రాబోయే దశాబ్దంలో ప్రపంచ శ్రామిక శక్తి రూపాంతరంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. "భారత్ కేవలం గ్లోబల్ ప్రతిభ ఆర్థిక వ్యవస్థలో భాగస్వామి మాత్రమే కాదు, దానికి దిశానిర్దేశం చేస్తోందని ఆమె అన్నారు. ఈ సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా, మాజీ భారత క్రికెట్ కెప్టెన్ మరియు బ్లూ ఓషన్ కార్పొరేషన్ బోర్డు సభ్యుడు సౌరవ్ గంగూలీ వీడియో సందేశం ద్వారా పాల్గొని, ప్రజలను శక్తివంతం చేసే సంస్థలకే భవిష్యత్ విజయమని స్పష్టం చేశారు.

## రోడ్డు భద్రత ఉత్సవాల సందర్భంగా ఫలక్ నూమా పీఎస్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం




చార్మినార్, మేజర్ న్యూస్:జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాల సందర్భంగా ఫలక్ నూమా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జూపార్క్ వద్ద సామాన్య ప్రజలు, ఆటో, డీసీఎం డ్రైవర్లతో సడక్ సురక్ష్ జీవన్ రక్ష లో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ....ప్రతి వాహన దారుడు కచ్చితంగా రోడ్డు నియమ నిబంధనలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, డ్రైవర్ పిలియన్ రైడర్ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, ఓవర్ టేకింగ్ కుడి వైపు నుండి మాత్రమే చేయాలి, అన్ని ఫోర్ వీలర్ డ్రైవర్లు, అందులో ఉన్నవారు సీట్ బెల్టులు ధరించాలని ఆయన సూచించారు.

## బలహీన వర్గాలకు చేయూతనందించడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం : డా. మహేంద్ర కుమార్ రెడ్డి



ముషీరాబాఫ్ మేజర్ న్యూస్ :ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ 320 డిస్ట్రిక్ట్ గవర్నర్బలహీన వర్గాలకు చేయూతనందించడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ 320 డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నెషనల్ జిల్లా 320 పరిధిలోని నవభారత్ లయన్స్ క్లబ్ మరియు వనితా భారత్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎన్జిఓ డే సందర్భంగా ఫిబ్రవరి 27వ తేదీ సాయంత్రం 4 గంటలకు బాగ్ లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్ సమీపంలోని శ్యామ్ ప్రసాద్ బస్తీలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ 320 గవర్నర్ డా. మహేంద్ర కుమార్ రెడ్డి హాజరై సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా క్యాబినెట్ సెక్రటరీ తాళ్ళ అంజయ్య , సి.హెచ్. గోపాల్ కృష్ణ , బి. వినయ్ , వనితా భారత్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ జి. కృష్ణవేణి , లయన్ డా. హిప్నో పద్మా కమలాకర్ (మెంటల్ హెల్త్ అవేర్‌నెస్ కోఆర్డినేటర్, జిల్లా 320) పాల్గొని బస్తీ ప్రాంతంలోని మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఎన్జిఓ డే సందర్భంగా సమాజ సేవా సంస్థల పాత్ర ఎంతో గొప్పదని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని తెలిపారు. హిప్నో పద్మా కమలాకర్ ఆధ్వర్యంలో విద్య, ఆరోగ్యం, మానసిక ఆరోగ్య అవగాహన వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు చేస్తున్నారు ఆమెకు మా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# “మెకానికల్ బాజా సే ఇండియా 2026” రెండవ రోజు డైనమిక్ పోటీల నిర్వహణ





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఈ రోజు బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ), నర్సాపూర్‌లో మెకానికల్ బాజా సే ఇండియా 2026 రెండొవ రోజు వివిధ విభాగాల్లో బగ్గీల శక్తి సామర్ధత పోటీ పరీక్షలు నిర్వహించటం జరిగిందని ఎం బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళీకృష్ణ, ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ తెలియపరిచారు.
రెండో రోజు ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్థులు తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను యాక్సిలెరోటిన్, స్లెడ్ పుల్, మానెటవేరాబిలిటీ, సస్పెన్షన్ ? ట్రాక్షన్ వంటి కీలక పరీక్షల్లో బగ్గీల జట్లు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించాయి. యం బాజా 2026 సహ-కన్వీనర్ శ్రీమతి లలితా పాత్ర గారు మాట్లాడుతూ, “విద్యార్థి జట్లు ఒకే రోజు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్లు, కాస్ట్, వాలిడేషన్, సస్టైనబిలిటీ, ఇన్నోవేషన్ వంటి స్టాటిక్ ఈవెంట్లను సమర్థంగా నిర్వహించడంతో పాటు స్లెడ్ పుల్, మానెటవేరాబిలిటీ, సస్పెన్షన్ ? ట్రాక్షన్ వంటి డైనమిక్ పరీక్షలను సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించామని చెప్పారు. టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ లో భాగంగా భద్రతా తనిఖీల కోసం జట్లు తమ వాహనాలను నిర్దేశిత నియమాల ప్రకారం పరిశీలించిన అనంతరం సాయంత్రం వరకు 36 జట్లు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్‌ను విజయవంతంగా పూర్తి చేశాయి. బ్రేక్ టెస్ట్ టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ పూర్తి చేసిన జట్లు బ్రేక్ టెస్ట్‌కు అర్హత సాధించాయి. 100 అడుగుల దూరంలో 40 కిమీ/గం వేగంతో వాహనం నడిపి, ఫినిష్ లైన్ వద్ద నాలుగు చక్రాలనూ లాక్ చేయడం ఈ పరీక్షలో ముఖ్య ప్రమాణం. రెండో రోజు ముగిసే సమయానికి 17 జట్లు బ్రేక్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసి తదుపరి డైనమిక్ ఈవెంట్ల లోనికి ప్రవేశించాయి. భద్రతా తనిఖీలు పూర్తి చేసిన జట్లు స్లెడ్ పుల్, యాక్సిలరేషన్, యుక్తి, సస్పెన్షన్ మరియు ట్రాక్షన్ వంటి డైనమిక్ ఈవెంట్లలో పాల్గొన్నాయి. ద్రోణాచార్య ఫ్యాకల్టీ అడ్వైజర్ల అవార్డు కోసం నిర్వహించిన గ్రూప్ చర్చల అనంతరం ఎంపికైన అధ్యాపకులకు ఈరోజు ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి శ్రీ జతిన్ గార్గ్ మాట్లాడుతూ, “మెకానికల్ బాజా సే ఇండియా లో పాల్గొనే అన్ని జట్లకు కొత్త హోండా 430 ఇంజిన్‌ను పరిచయం చేయడం ఆనందంగా ఉంది. హోండా ఇండియా పవర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ విద్యార్థులకు సబ్సిడీ ధరలో ఈ ఇంజిన్‌ను అందిస్తోంది. 425 సీసీ సామర్థ్యంతో కూడిన 430 ఇంజిన్ 3600 వద్ద 12.87 శక్తిని, 2500 వద్ద 27.7 గరిష్ఠ టార్క్‌ను అందిస్తుంది. ఇది ఆఫ్-రోడ్ పరిస్థితుల్లో అద్భుత పనితీరు, దీర్ఘకాలిక నమ్మకాన్ని కల్పిస్తుంది. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సూత్రాలను వాస్తవ ప్రపంచ ఇంజనీరింగ్ పరిష్కారాలుగా మార్చగలరని మేము విశ్వసిస్తున్నాము” అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, శ్రీ బాలాజీ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్రవంతి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి పలువురు బిజెపి నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కష్టపడి పనిచేసే నాయకుడని కొనియాడారు. ఆయనకు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లుగా కొనసాగుతూ పేద ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# ఆర్బిట్రేషన్ పై దృష్టి సారించి రైల్వేలలో వివాద పరిష్కారం " అనే అంశంపై ఫోర్టిపై లెక్చర్ సిరీస్" ఆరవ ఉపన్యాసం




హైదరాబాద్, మేజర్ న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ విభాగం “ఫోర్టిపై లెక్చర్ సిరీస్” కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం సమన్వయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్బిట్రేషన్‌పై దృష్టి సారించి రైల్వేలలో వివాద పరిష్కారం ( డిస్ప్యూట్ రిజలుష్యన్ ఇన్ రైల్వేస్ విత్ ఫోకస్ ఆన్ ఆర్బిట్రేషన్) అనే అంశంపై ఒక ఉపన్యాసం నిర్వహించింది. ఇది విజిలెన్స్ బ్రాంచ్ “ఫోర్టిపై లెక్చర్ సిరీస్” కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆరవ ఉపన్యాసం. ఇది సంస్థాగత జ్ఞానాన్ని బలోపేతం చేయడం, ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడం, రైల్వే అధికారులలో వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించడంలో సంస్థ యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ అంశంపై గుంటూరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సుదేష్ణ సేన్, ఐ.ఆర్.ఏ.ఎస్ ఉపన్యాసం ఇచ్చారు. వారికి ఉన్న అపారమైన పరిపాలనా అనుభవం, ఆర్థిక నైపుణ్యాన్ని ఉపయోగించుకుని, రైల్వేలలో వివాద పరిష్కార విధానాలపై విలువైన సమాచారాన్ని అందించారు. ముఖ్యంగా వారి ఉపన్యాసంలో మధ్యవర్తిత్వం, రైల్వే పనితీరులో దాని ఆచరణాత్మకంగా పాటించడంపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, దక్షిణ మధ్య రైల్వే, అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఆశిష్ మెహ్రోత్రా, ప్రధాన కార్యాలయం నుండి ఇతర సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. వీరితోపాటు , విజయవాడ, గుంతకల్ , సికింద్రాబాద్ , హైదరాబాద్, నాందేడ్ డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు, దక్షిణ మధ్య రైల్వేలోని 06 డివిజన్ల నుండి అధికారులు, అలాగే 03 వర్క్‌షాప్ల అధికారులు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కార్యకలాపాలలో పాల్గొని తద్వారా జోన్ వ్యాప్తంగా విస్తృత భాగస్వామ్యం, సంస్థాగత విస్తరణను ధ్రువీకరించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈ సంధర్భంగా ఆర్బిట్రేషన్ అంశం పై మాట్లాడుతూ రైల్వే పరిపాలనలో ఆర్బిట్రేషన్ అంశం అత్యంత ముఖ్యమైనదని అన్నారు. రైల్వేలలో గణనీయమైన సంఖ్యలో కాంట్రాక్టు వివాదాలను ఆర్బిట్రేషన్ ద్వారా పరిష్కరిస్తారు. కాంట్రాక్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో పెరుగుతున్న సంక్లిష్టతలతో, రైల్వే అధికారులు తాజా చట్టపరమైన నిబంధనలను విధిగా తెలుసుకోవలసిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఆర్బిట్రేషన్, రాజీ చట్టానికి ఇటీవల చేసిన సవరణలు, రైల్వేకు వాటి ఆచరణలో ఎదురైయ్యే సమస్యలు, సకాలంలో వివాద పరిష్కార విధానాలను నిర్ధారించడంలో ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల ఔచిత్యాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.
సుదేష్ణ సేన్ ఉపన్యాసం సందర్భంగా, ఆర్బిట్రేషన్ యొక్క ముఖ్య అంశాలను సమగ్రంగా వివరించారు. ఆమె మధ్యవర్తుల నియామక విధానం గురించి , మధ్యవర్తిత్వం చర్యల నిర్వహణ, దేశంలో ఆర్బిట్రేషన్ కి సంబంధించిన చట్టపరమైన ఎప్పటికప్పుడు సవరణ చెందుతున్న చట్టాలను వివరించారు. మధ్యవర్తిత్వం , సయోధ్య చట్టం, 1996 కింద చట్టబద్ధమైన అంశాలను ఆమె వివరిస్తూ 2015, 2019 మరియు 2021లో ప్రవేశపెట్టబడిన ముఖ్యమైన సవరణలను వివరంగా చర్చించారు. వాటిలో ముఖ్యంగా చర్యలను వేగవంతం చేయడం మరియు సంస్థాగత మధ్యవర్తిత్వాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్న నిబంధనలపై దృష్టి సారించారు. ప్రస్తుతం ఈ ప్రక్రియలో ఉన్న గణనీయమైన సమయం, వనరులను పరిగణనలోకి తీసుకున్న సందర్భంలో ఆర్బిట్రేషన్ ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకుందని సుధేష్ణ సేన్ తెలియజేశారు.

# అల్లికల వెనుక అలుపెరుగని శ్రమ.. సామాన్యుడి ఫ్యాషన్ సృష్టికర్త దర్జీ

**▶▶ కుట్టు మిషన్ చక్రం.. ప్రగతికి సంకేతం: నేడు ప్రపంచ టైలర్స్ దినోత్సవం ▶▶ టైలరింగ్ అంటే కేవలం మిషన్ తొక్కడం కాదు. అది గణితం (కొలతలు), రేఖాగణితం (కటింగ్), మరియు సృజనాత్మకత (డిజైనింగ్) కలయిక. ▶▶ ఒక చిన్న పొరపాటు జరిగినా వస్త్రం పాడవుతుంది, అందుకే దర్జీకి ఎంతో ఓర్పు, ఏకాగ్రత అవసరం.**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : (పుట్టా రామకృష్ణ) ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా టైలర్స్ దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఆధునిక కుట్టు మిషన్‌ను కనిపెట్టి, కుట్టుపనిలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన విలియం ఎలియాస్ హోవే జన్మదినం సందర్భంగా ఈ రోజును కేటాయించారు. నాగరికత పెరిగేకొద్దీ మనిషి వేషధారణలో దర్జీల పాత్ర విడదీయలేనిదిగా మారింది.

వృత్తిలోని గొప్పతనం – నాడు మరియు నేడు:

నాటి జ్ఞాపకాలు: ఒకప్పుడు ప్రతి గ్రామంలో దర్జీ ఒక ముఖ్యమైన వ్యక్తి. పండగలు, పెళ్లిళ్ల సీజన్ వచ్చిందంటే చాలు, టైలర్ షాపుల దగ్గర సందడి నెలకొనేది. రాత్రిపూట కిరోసిన్ దీపాల వెలుతురులో, కంటి మీద కునుకు లేకుండా బట్టలు కుట్టి సమయానికి అందించే ఆ నిబద్ధత అమోఘం. అప్పట్లో కేవలం కొలతలు తీసుకోవడం, కత్తిరించడం, కుట్టడం మాత్రమే వృత్తిగా ఉండేది.

నాటి పరిస్థితి: ఒక సామాజిక అవసరం

ఒకప్పుడు టైలరింగ్ అంటే కేవలం బట్టలు కుట్టడం మాత్రమే కాదు, అది ఒక ఊరి అవసరం. పండుగ వచ్చినా, పెళ్లి వచ్చినా దర్జీ దగ్గరికి వెళ్లాల్సిందే. ఆ రోజుల్లో టేపు, కత్తెర, కుట్టు మిషన్ మాత్రమే వారి ఆయుధాలు. కంటి చూపును నమ్ముకుని, రాత్రింబవళ్లు కష్టపడి పని చేసేవారు. అప్పట్లో టైలరింగ్ అంటే ఒక కులవృత్తిగా లేదా చిన్న చూపు చూసే పరిస్థితి ఉండేది. కానీ, ఎన్ని అడ్డంకులున్నా ఎంతో మందిని ఈ వృత్తి ఆదుకుంది.

నేటి ఆధునికత: నేడు టైలరింగ్ కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, అది ఒక ఆర్ట్. కంప్యూటరైజ్డ్ డిజైనింగ్, మ్యాగ్జిమ్ వర్క్, ఆరి వర్క్ మరియు ఫ్యాషన్ టెక్నాలజీ తోడై ఈ రంగం స్వరూపమే మారిపోయింది. సామాన్యుడి నుండి సెలబ్రిటీల వరకు అందరినీ అందంగా తీర్చిదిద్దే బాధ్యతను నేటి తరం దర్జీలు (ఫ్యాషన్ డిజైనర్లు) తీసుకుంటున్నారు.

నేటి పరిస్థితి: ఫ్యాషన్ టెక్నాలజీగా పరివర్తన

నేడు కాలం మారింది. టైలరింగ్ అనేది ఫ్యాషన్ డిజైనింగ్ అనే అద్భుతమైన కెరీర్‌గా రూపాంతరం చెందింది. ఇప్పుడు కేవలం బట్టలు కుట్టడమే కాదు, డిజైన్ చేయడం, ఎంబ్రాయిడరీ, మ్యాగ్జిమ్ వర్క్ వంటి ఆధునిక పోకడలు వచ్చాయి. కంప్యూటరైజ్డ్ మిషన్లు అందుబాటులోకి వచ్చినా, ఒక దర్జీ చేతి పనితనానికి ఉండే విలువ తగ్గలేదు. గల్లీలో ఉండే చిన్న షాపు నుండి కార్పొరేట్ డిజైనర్ స్టూడియోల వరకు టైలరింగ్ తన పరిధిని విస్తరించుకుంది. ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు ఈ వృత్తి వెన్నెముకగా నిలుస్తోంది.

ఆర్థిక స్వావలంబనకు ఊతం: స్వయం ఉపాధి రంగంలో టైలరింగ్ అగ్రస్థానంలో ఉంది. ముఖ్యంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని లక్షలాది మంది మహిళలకు ఈ వృత్తి ఆర్థిక భరోసానిస్తోంది. ఇంటి వద్దే ఉంటూ గౌరవప్రదమైన ఆదాయాన్ని పొందే మార్గంగా ఇది నిలిచింది.

నాటి పరిస్థితి: ఒక సామాజిక అవసరం

ఏకాగ్రత మరియు నైపుణ్యం: టైలరింగ్ అంటే కేవలం మిషన్ తొక్కడం కాదు. అది గణితం (కొలతలు), రేఖాగణితం (కటింగ్), మరియు సృజనాత్మకత (డిజైనింగ్) కలయిక. ఒక చిన్న పొరపాటు జరిగినా వస్త్రం పాడవుతుంది, అందుకే దర్జీకి ఎంతో ఓర్పు, ఏకాగ్రత అవసరం.

సవాళ్లు: రెడీమేడ్ దుస్తుల వెల్లువ పెరిగినప్పటికీ, మనిషి శరీర సౌష్టవానికి తగ్గట్టుగా ఫిట్టింగ్ ఇచ్చే దర్జీ అవసరం ఎప్పటికీ ఉంటుంది. అయితే, గంటల తరబడి కూర్చుని పని చేయడం వల్ల వచ్చే వెన్నునొప్పి, కంటి సమస్యలు వంటి ఆరోగ్య సవాళ్లను వారు ఎదుర్కొంటున్నారు.

స్ఫూర్తిదాయక సందేశం:

దారం సూది రంధ్రంలోకి వెళ్లేంత సూక్ష్మంగా ఆలోచించే దర్జీలు, సమాజానికి నిండుతనాన్ని ఇచ్చే బట్టలను సృష్టిస్తారు. ఒక సాదా సీదా గుడ్డ ముక్కకు ప్రాణం పోసి, అది ధరించిన వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే గొప్ప కళాకారులు దర్జీలు. కుట్టు మిషన్ చక్రం తిరుగుతున్నంత కాలం ఎంతో మంది శ్రామికుల జీవిత చక్రం సాఫీగా సాగుతుంది. వృత్తి ఏదైనా అందులో ప్రావీణ్యం సంపాదిస్తే ప్రపంచం గుర్తిస్తుందని నిరూపిస్తున్న దర్జీలందరికీ ఈ రోజును అంకితం చేద్దాం. నైపుణ్యాన్ని నమ్ముకుని గౌరవప్రదంగా జీవిస్తున్న టైలర్లందరికీ ప్రపంచ టైలర్స్ దినోత్సవ శుభాకాంక్షలు!



# లోన్ పేరిట యువతి ప్రాణం తీసిన మేనేజర్‌ను శిక్షించాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ముద్ర లోన్ పేరిట లంబాడా యువతిని మభ్యపెట్టి, ఆమె మరణానికి కారణమైన బ్యాంకు మేనేజర్ ను అరెస్టు చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నేతలు గణేష్ నాయక్ , కొర్రా మోతిలాల్ నాయక్, రవి రాథోడ్, సక్రి బాయ్, శాంతి భాయ్ లు మీడియాతో మాట్లాడారు. ఇల్లందు డి సి సి బ్యాంక్ మేనేజర్ వెంకట రామకృష్ణ పొదిళ్ల, భద్రాది కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం , కొత్త తండా కు చెందిన వివాహిత బానోతు సౌందర్యను లోను పేరిట లోబరుచుకొని మోసం చేసినట్లు తెలిపారు. అవమానం భరించలేక ఇద్దరు పిల్లల తల్లి అయిన ఆమె గత నవంబర్ 18న విషం త్రాగినట్లు చెప్పారు. స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 24న చనిపోయినట్లు తెలిపారు. బాధితురాలకు న్యాయం చేయాలని టేకులపల్లి స్టేషన్లో భర్త బానోతు మహేష్ ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా ఎస్సై రామచందర్ తిరస్కరించినట్టు తెలిపారు. దీనిపై ఇన్స్పెక్టర్ భక్తుల సత్యనారాయణ, డీఎస్పీ చంద్రబాను నాయక్ ను కలిసిన తమకు న్యాయం జరగలేదని తెలిపారు. నిందితుడికి అండగా పోలీసులు ఉండడంతో అతనిపై ఎఫ్ ఐ ఆర్ సైతం గత మూడు నెలలుగా నమోదు చేయలేదని తెలిపారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ కల్పించుకొని మేనేజర్, ఎస్సై, డిఎస్పి లపై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై డీజీపీ ని సైతం కలిసి బాధితురాలు సౌందర్య కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయనున్నట్లు వారు తెలిపారు. లేనిపక్షంలో టేకులపల్లి స్టేషన్ ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి తాము దీక్షకు దిగనున్నట్లు నేతలు హెచ్చరించారు.

# వేదోత్సవం - సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:వేదోఅఖిలోధర్మమూలమ్ – సకల ధర్మములకు మూలము వేదము. ఈ జగత్తంతా ధర్మము పై ఆధారపడితే, ఆ ధర్మము వేదము పై ఆధారపడినది. ఆ వేద ప్రమాణములను రక్షించుకోవలసిన బాధ్యత ప్రతీఒక్కరిదీ. ఈ తలంపు తోనే ధర్మో రక్షతి రక్షితః అనే వేదోక్తి ననుసరించి, సనాతన ధర్మం, వేద పరి రక్షణ, పేద విద్యార్థులకు, నిరాశ్రయులైన వారికి ఆర్థిక సహాయం అందించడం, గోసేవ ఇత్యాది ఆశయాలతో సమాజానికి మేలు చేసే ధార్మిక పనులు చేయసంకల్పించి విశ్వ వేద పారాయణ బృందం పేరుతో 2019 లో ప్రవాస భారతీయులైన చుండూరు రఘు కుమార్ శర్మ ఆధ్వర్యంలో హూస్టన్ అమెరికా లో స్థాపించబడింది. హైదరాబాద్ నగరంలో 2021 సంవత్సరములో గంగా ఇందిర అధ్యక్షతన విశ్వ వేద పారాయణ బృందం ప్రారంభింపబడింది. మాజీ ఐఏఎస్ అధికారి ఐ.వై.ఆర్. కృష్ణారావు ఆధ్వర్యంలో నడుపుతున్న వేద వ్యాస విద్యా విజ్ఞాన వారధి, ఆర్.ఎస్. లక్ష్మణ్ సారధ్యంలో నడుపుతున్న తరుణి ఫౌండేషన్ సంస్థ ల సహకారంతో విశ్వ వేద పారాయణ బృందం హైదరాబాద్ లో పలు సేవా కార్యక్రమాలను చేపడుతోంది. విశ్వ వేద పారాయణ బృందంయొక్క ముఖ్య లక్ష్యమైన వేద పరి రక్షణ లో భాగంగా వేద పాఠశాల లో వేదం నేర్చు కోవాలి అనే ఆసక్తి తో విద్యార్థులు చేరుతున్నప్పటికీ, ఆ పాఠశాల ను నడుపుతున్న గురువు లకు సరైన ఆర్థిక వనరులు లేక ఏ పాఠశాల యొక్క మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోందో, అటువంటి పాఠశాల లను గుర్తించి వాటికి ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తూ, మరింత మంది వేద పండితులను, వేద ప్రమాణములను తెలిసిన వారిని సమాజానికి అందిస్తోంది. ఈ ప్రయాణం లో భాగంగా ఇప్పటికి వరకు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో నెలకొన్న 14 వేద పాఠశాలల అభివృద్ధికి తోడ్పడుతోంది. దేవభాష అయిన సంస్కృత భాషే అన్ని భాషలకు మూలం కాబట్టి అట్టి దేవభాష అయిన సంస్కృతాన్ని ప్రోత్సహించడం కోసం కొవ్వూరు(ప.గో. జిల్లా, ఆం.ప్ర.) లో స్థాపించిన ఆంధ్ర గీర్వాణ విద్యాలయానికి తగు రీతిలో ఆర్థిక సహాయాన్ని అందచేస్తూ సంస్కృత భాషాభివృద్ధికి విశ్వ వేద పారాయణ బృందం తన వంతు కృషి చేస్తోంది. “ఆరోగ్యమే మహా భాగ్యం” అన్న నానుడి ననుసరించి సమాజం లో ఉచిత వైద్య సేవలు అందించే వరల్డ్ టీచర్స్ ట్రస్ట కి తనవంతు సహాయాన్ని అందిస్తోంది విశ్వ వేద పారాయణ బృందం. ఇవికాక సామాజిక సేవ గా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఫీజులు, కుటుంబ సభ్యుల ను కోల్పోయి నిరాశ్రయులైన వారికి, అనారోగ్యం తో బాధపడుతున్న వృద్ధులకు తగిన రీతిలో వైద్య సహాయం విశ్వ వేద పారాయణ బృందం ద్వారా అందించడమవుతోంది. తమ ముఖ్య లక్ష్యాల లో ఒకటైన సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా విశ్వ వేద పారాయణ బృందం సుమారు 200 మంది వేద విద్యార్థులు, వేద పండితులు, ఘనాపాటీల తో ఈ నెల 28వ తేదీ, శనివారం ఉదయం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం దుర్గాబాయి దేశ్ ముఖ్ కాలనీ నందుగల శ్రీ సత్యసాయి ఆరాధ్య ధామం నందు జరుప తలపెట్టింది. ఈ కార్యక్రమం జయప్రదం అయ్యేట్టు ఆశీస్సులు అందించ వలసిందిగా ధార్మిక వరేణ్యులందరికీ విజ్ఞప్తి చేశారు.

## ముందుగా మనం భారతీయులం : బోయపాటి శ్రీను



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : మనం ఏ ప్రాంతం, కులం, భాషకు చెందినవారమైనా ముందుగా భారతీయులమేనని, ఈ భావనను నేటి యువత గుండెల్లో నింపుకోవాలని ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను అన్నారు. హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వార్షిక వేడుక ప్రమాణ2026 ప్రారంభోత్సవంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతదేశం సంస్కృతి, ధర్మాల వల్లే విశ్వగురువుగా ఎదుగుతోందని, ఆధునిక ట్రెండ్‌లు ఎంత ఆకర్షించినా మన మైండ్‌సెట్, విలువలు మారకూడదని విద్యార్థులకు హితవు పలికారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని, లక్ష్యాన్ని వదలకుండా అవరోధాలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని సూచించారు. చదువు అహంకారానికి కాకుండా సంస్కారానికి దారితీయాలని, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు.
సెల్‌ఫోన్, కృత్రిమ మేధస్సు (ఏఐ), సోషల్ మీడియా రెండువైపులా పదునున్న కత్తిలాంటివని, అవి ప్రగతికి ఉపయోగపడేలా జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. గీతం హైదరాబాద్ ప్రాంగణంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ, అఖండ చిత్రంలోని ఓ పాటను ఇక్కడే చిత్రీకరించామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రముఖ గాయని గీతామాధురి పాటల కచేరీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ఏఐతో నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలకు బాటలు

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు రాజేంద్ర కుమార్ పాత్ర



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:కృత్రిమ మేధస్సు (ఏఐ) ఉద్యోగాలకు సవాల్‌గా మారుతున్నప్పటికీ, అదే సమయంలో నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలకు విస్తృత అవకాశాలు కల్పిస్తోందని రాజేంద్ర కుమార్ పాత్రో, సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ గ్లోబల్ డెలివరీ హెడ్ అన్నారు. హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ టు బీ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆతిథ్య ఉపన్యాసంలో ఆయన మాట్లాడారు. ‘ఏరోస్పేస్ పరిశ్రమ పురోగతి, ధోరణులు, ఉద్భవిస్తున్న అవకాశాలు’ అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ముఖ్యంగా ఏఐ, ఆటోమేషన్‌ను విద్యార్థులు స్వీకరించాలని పాత్రో సూచించారు. ఉత్పత్తి రూపకల్పన, ఇంజనీరింగ్ వర్క్‌ఫ్లోల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. 2030 నాటికి భారత్‌లో విమానాల సంఖ్య రెట్టింపు కావచ్చని, ఎంఆర్వో రంగంలో భారీ అవకాశాలు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు. కోర్ ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని ప్రోగ్రామింగ్, ఏఐ నైపుణ్యాలతో మేళవించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో గీతం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంతాపం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : చిలుకూరు బాలాజీ ఆలయానికి దశాబ్దాల పాటు అంకితభావంతో సేవలందించిన సౌందర్ రాజన్ భక్తులలో భగవంతుని పట్ల విశ్వాసాన్ని, ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో అపార కృషి చేశారని, ఆలయ పరంపరలు, ఆగమ శాస్త్ర నియమాలను కచ్చితంగా పాటిస్తూ, ఆధ్యాత్మికతను సామాన్య ప్రజలకు చేరువ చేసిన మహనీయుడిగా వారు నిలిచారని దత్తాత్రేయ గారు పేర్కొన్నారు.
వీసా బాలాజీగా ప్రసిద్ధి చెందిన ఈ దేవాలయానికి దేశ విదేశాల నుండి వచ్చే లక్షలాది మంది భక్తులకు శ్రీ సౌందర్ రాజన్ గారు మార్గదర్శకుడిగా నిలిచారని, భక్తి మార్గంలో వారికి ఆత్మస్థైర్యాన్ని నింపారని, వారి సరళ జీవనం, వినయం, సేవా తపన భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని శ్రీ దత్తాత్రేయ గారు అన్నారు. సౌందర్ రాజన్ మరణం తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటని శ్రీ బండారు దత్తాత్రేయ గారు పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రేపు ఎల్.బి. ఇండోర్ స్టేడియంలో భక్త రామదాసు జయంతి మహోత్సవాలు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : తెలంగాణ సంగీత నాటక అకాడమీ వైవిధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నదని, అందులో భాగంగా మార్చి 1న ఎల్. బి. శాస్త్రి ఇండోర్ స్టేడియంలో వాగ్గేయకారుడు భక్త రామదాసు జయంతి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షురాలు ప్రొఫెసర్ డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సంగీత నృత్య కార్యక్రమాలు కొనసాగుతాయని శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ తోపాటు తెలంగాణ అన్ని జిల్లాల నుంచి 1100 మంది సంగీత కళాకారులు, 1200 మంది నృత్య కళాకారులు పాల్గొంటున్నారని, బృందాల వారీగా గానం, నృత్య ప్రదర్శనలు జరుగుతాయని డాక్టర్ అలేఖ్య వివరించారు. గత ఏడాది తెలంగాణ సంగీత నాటక అకాడమి ఆధ్వర్యంలో తొలిసారిగా సంగీత కళాకారులతో నిర్వహించిన భక్త రామదాసు జయంతికి విశేష స్పందన లభించిందని, ఈసారి నృత్య కళాకారులను మిళితం చేసి 393వ రామదాసు జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. ఒకటో తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు జరిగే ప్రారంభ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, సినీ సంగీత దర్శకుడు కోటి తదితరులు పాల్గొంటారని అలేఖ్య పుంజాల వివరించారు. హైదరాబాద్ తోపాటు వివిధ జిల్లాల్లోనూ నాటక సంగీత నృత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలంగాణ సంగీత నాటక అకాడమీ కొత్త శకానికి దారి తీసి చరిత్ర సృష్టించిందని, ఎన్నో సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తూ ఎందరో కళాకారులకు వేదిక కల్పించి ప్రోత్సహిస్తున్నదన్నారు. తెలంగాణ వాగ్గేయకారుడు భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో పెద్ద ఎత్తున కళాప్రియులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# బీసీ నిరాహార దీక్ష



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బడ్జెట్ లో బీసీలకు అన్యాయం ఇక సహించం న్యాయం కోసం నిరాహార దీక్ష ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో జరిగింది. బీసీ ఇంట లెక్చువల్
ఫోరమ్ చైర్మన్ టి. చిరంజీవులు బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఈ నిరాహార దీక్ష జరిగింది. శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి ఎంపీ ఈటలా రాజేందర్ మాజీ ఎంపీ ఆనంద భాస్కర్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం సంఘీభావం తెలిపారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కామారెడ్డి డిక్లరేషన్ హామీ మేరకు బీసీలకు మహాత్మా జ్యోతిబా ఫులే సబ్ ప్లాన్ చట్టం తేవాలని వక్తలు డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లోని 21 హామీ లను అమలు చేయాలని కోరారు. 50 వేల కోట్ల బడ్జెట్ ఆమెదించాలని కోరారు. గతయే డాది కేటా యించిన నిధులు ఖర్చు చేయాలని కోరారు

# రాజ్యాంగ స్ఫూర్తి కనుమరుగవుతుంది-ఈటల రాజేందర్ ఆవేదన




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రం ఉద్యమాలతో, త్యాగాలతో సాధించుకున్నామని, కానీ నేడు తెలంగాణ ఎటుపోతుందో తెలియకుండా ఉందని, పేద ప్రజలకు న్యాయం జరగడం లేదని, రాజ్యాంగస్ఫూర్తి అమలు కావడం లేదని ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. సమతారాజ్యం, కులమతాలేని సమాజం రాలేదని ,రాజ్యాంగస్ఫూర్తి అమలు కావడం లేదని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో బీసీల నిరాహారదీక్షకు ఆయన సంఘీభావం తెలిపి ప్రసంగించారు. రాజ్యాంగస్ఫూర్తికి వ్యతిరేకంగా ఉన్నవారిపై ఉద్యమానికి ఎల్లప్పుడూ తాను సిద్దమేనని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజాఉద్యమాలు, ప్రజాస్వా మ్యపు విలువలు, రాజ్యాంగస్ఫూర్తి అమలు కోసం తాను ప్రజల పక్షాన నిలుస్తానని అన్నారు. కుమ్మెర ఘనట ప్రజాస్వామానికి విషాద కోణమని అన్నారు. ఖమ్మంలో పేదోల ఇళ్ళుకూల్చడంపై ఈటెల ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎల్లమ్మ బండ , గాజుల రామారం తదితర ప్రాంతాల్లో పేదల భూములను భూబకాసురులు హస్తగతం చేసుకున్నారని, ప్రజాసంక్షేమం కోసం వచ్చిన డబ్బును ఖర్చు పెట్టలేదన్నారు. మూసీప్రక్షాళన పేరుతో పేదలను ఇబ్బందుల పాలు చేయవద్దని, గాంధీజీ విగ్రహం కోసం ఇళ్ళుకట్టుకున్నవారిని వీధిపాలు చేయవద్దని ఆయన అన్నారు. నీ రాజ్యం నీవేలుకో అనేనినాదంతో బీసీలు ప్రజాఉద్యమాలు చేయాలని రాజ్యాధికారాన్ని పొందాలని పేర్కొన్నారు. శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ రాజ్యాధికారం బీసీలకు దక్కకుండా ఆ ఆకాంక్షను నిత్యం రగిలేలా , లక్ష్యం అందకుండా మాయమాటలతో పాలకపక్షాలు బీసీలను మోసం చేస్తున్నాయని అన్నారు. మనమే అగ్రవర్ణాలకు అధికారాన్ని అప్పగించి , హక్కుల కోసం నిరీక్షించడం దారుణమని, బీసీలు కులాలుగా చీలకుండా బీసీలుగా ఒకే శక్తిగా ఎదగాలని సిరికొండ సూచించారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ ఉద్యమం ఓ చారిత్రాత్మక ఘట్టంగా ఎదుగుతుందని తెలంగాణ ఉద్యమంలా బీసీ ఉద్యమం ముందుకు రావాలని కోరారు. ఢిల్లీలోనూ ,రాష్ట్రంలోనూ బీసీ ఉద్యమం నిరంతరం సాగాలని అప్పుడే హక్కుల సాధన సాధ్యమన్నారు.

# ధర్నా చౌక్ వద్ద న్యాయం కోసం బిసిల నిరహార దీక్ష

## సంఘీభావం తెలిపిన గద్దె విజయ్‌నేత




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అన్ని విధాలుగా అన్యాయానికి గురవుతున్న బిసిలకు న్యాయం జరగాల్సిన అవసరం ఉందని కోరుతు బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ధర్నా చౌక్‌లో న్యాయం కోసం బిసి ల నిరహార దీక్ష కార్యక్రమం జరిగింది. రిటైర్డ్ ఐ.ఎ.ఎస్ టి. చిరంజీవులు నాయకత్వంలో జరిగిన నిరహార దీక్షా కార్యక్రమంలో బిసి సంఘం గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రసిడెంట్, సామాజిక వేత్త గద్దె విజయ్‌నేత పాల్గొని నిరహార దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా విజయ్‌నేత టి. చిరంజీవులును శాలువాతో సత్కరించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు గుజ్జ సత్యం, దుర్గయ్యగౌడ్, బసి చెన్న శ్రీ కాంత్, జాతీయ చేనేత దినోత్సవ వ్యవస్థాపకులు వెంకన్న నేత తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ భవన నిర్మాణానికి పొట్ట నరేందర్ యాదవ్ రూ. 2.5 లక్షల విరాళం

## కేటీఆర్ చేతుల మీదుగా చెక్కు అందజేత



చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి ప్రాంత అభివృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల తన నిబద్ధతను చాటుతూ బీఆర్ఎస్ యువ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ సేవలాల్ భవన నిర్మాణం కోసం రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ విరాళానికి సంబంధించిన చెక్కును బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) చేతుల మీదుగా సేవలాల్ కమిటీ ప్రతినిధి శ్రీనివాస్ నాయక్‌కు ఘనంగా అందజే శారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, సేవలాల్ కమిటీ తరఫున భవన నిర్మాణం కోసం కృషి చేస్తున్న శ్రీనివాస్ నాయక్ సేవలను ప్రశంసించారు. సమాజ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న వారి సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అలాగే యువ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ సామాజిక బాధ్యత , సేవా దృక్పథం నిబద్ధతను అభినందిస్తూ, ఇలాంటి యువ నాయకులు పార్టీ కి సమాజానికి భవిష్యత్ బలమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బా నవతా రెడ్డి, సేవాలాల్ కమిటీ సభ్యులు సుభాష్ నాయక్, గోపాల్ నాయక్, సురేష్ నాయక్, బాప్య నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గా ప్రసాద్, సంగారెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .సమాజ నిర్మాణం అంటే కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలనే సంకల్పాన్ని పొట్ట నరేందర్ యాదవ్ ఈ విరాళం ద్వారా స్పష్టంగా తెలియజేశారు. సేవలాల్ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత అది సమాజానికి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు కేంద్రం గా నిలవాలని నాయకులు ఆకాంక్షించారు.

# ప్రపంచ ఎన్జీవో దినోత్సవం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : సామాజిక మార్పు కోసం పని చేసే నిస్వార్థ వ్యక్తులను సంస్థలను అభినందించే దినం ప్రపంచ ఎన్జీవో దినోత్సవం. శుక్రవారం ప్రపంచ ఎన్జీవో దినోత్సవం సందర్భంగా ఆదర్శ్ మహిళా సంక్షేమ సంఘం నిరుపేదలకు కిరాణా సామాగ్రిని పంపిణీ చేసింది. సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు భారతి చలసాని మాట్లాడుతూ మహిళలకు సహాయం చేయడంలో తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అవసరమైన వారికి ఎల్లప్పుడూ సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గూడూరు శ్రీలత, జాయింట్ సెక్రటరీ పద్మకాంతి, ఈసీ సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి పాల్గొన్నారు..

# హైదరాబాద్‌లో "సెరా స్టైల్ స్టూడియో"

## డిస్‌ప్లే సెంటర్‌ను ప్రారంభించిన సెరా శానిటరీవేర్ సంస్థ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : లగ్జరీ శానిటరీవేర్ మరియు బాత్రూమ్ సొల్యూషన్స్‌కు ప్రముఖ గమ్య స్థానమైన సెరా , హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లోని మైత్రి హైట్స్‌లో తన కంపెనీ యాజమాన్యంలోని డిస్‌ప్లే సెంటర్ "సెరా స్టైల్ స్టూడియో"ని ఘనంగా ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటించింది. ఈ కేంద్రాన్ని డాక్టర్ విక్రమ్ సోమానీ (ఛైర్మన్ ? మేనేజింగ్ డైరెక్టర్) ప్రారంభించారు. కంపెనీ అధికారులు, ప్రముఖ ఆర్కి టెక్ట్‌లు, డెవలపర్లు మరి యు ఛానల్ భాగస్వాముల సమ క్షంలో ప్రారంభోత్సవం జరి గింది. సెరా స్టైల్ స్టూడియో సెనేటర్ యొక్క విలాసవం తమైన చక్కదనం, సెరా లక్స్ యొక్క అధునాతన మరియు సెరా యొక్క అత్యంత ప్రజాద రణ పొందిన ఆఫర్‌లను అం దించనుంది. బ్రాండ్ యొక్క అత్యుత్తమ సేకరణలను అధు నాతన వాతావరణంలో అన్వేషించడానికి ఉన్న తమైన వినియోగదారు అనుభవాన్ని అందిస్తుంది. "సెరా స్టైల్ స్టూడియో" ప్రారంభోత్సవంలో ఛైర్మన్ ? మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విక్రమ్ సోమానీ మాట్లాడుతూ సెరా స్టైల్ స్టూడియో అనేది మా అత్యుత్తమ సేకరణలకు జీవం పోసే స్థలంగా ఎంపిక చేసుకు న్నాం. ఇక్కడ ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు మరియు ఇంటి యజ మానులు రోజువారీ జీవితాన్ని నిజంగా మార్చే డిజైన్‌లను అన్వేషిం చడమే కాకుండా వాటిని వినియోగదారులు తమకు



నచ్చిన విధంగా ఎంపిక చేసుకోవచ్చు అని అన్నారు. 1980లో స్థాపించబడిన సెరా గుజరాత్‌లోని కాడిలో అత్యాధునిక తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తోంది, శానిటరీవేర్‌కు మించి సెరా కుళాయిలు మరియు టైల్స్‌లో ముందంజలో ఉండి పూర్తి బాత్రూమ్ పరిష్కారాలను అందిస్తుంది.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072